మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

బడ్జెట్‌లో ఐటీ రిలీఫ్?

జీరో ట్యాక్స్ శ్లాబును పెంచే అవకాశం

రూ.3-7 లక్షల శ్రేణిని కుదించవచ్చన్న అంచనాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 10: రాబోయే బడ్జెట్‌లో మధ్యతరగతి వేతన జీవులకు ఆదాయ పన్ను (ఐటీ) ఊరట లభించే అవకాశాలున్నాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలోనే కొత్త పన్ను విధానంలో ఐటీ రిలీఫ్ చాన్స్ ఉందన్న అంచనాలు వస్తున్నాయి. ప్రస్తుతం పాత, కొత్త పన్ను విధానాలు అమల్లో ఉన్న విషయం తెలిసిందే. అయితే గత కొన్నేండ్లుగా పాత పన్ను విధానంలో పెద్దగా మార్పులు చేయని మోదీ సర్కారు.. కొత్త పన్ను విధానాన్నే సవరిస్తున్నది. ఇందులో భాగంగానే ఈసారి జీరో ట్యాక్స్ శ్లాబును పెంచే అవకాశాలున్నట్టు చెప్తున్నారు.

ఇదీ సంగతి..

ఇప్పుడు కొత్త పన్ను విధానంలో రూ.3 లక్ష లదాకా వార్షిక ఆదాయం ఉన్నవారికి ఎలాంటి పన్నులూ లేవు. రూ.3-7 లక్షల మధ్య ఉంటే 5 శాతం పడుతున్నది. అయితే దీనికీ సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేటున్నది. కానీ దీంతో సంబంధం లేకుండా రూ.4 లేదా 5 లక్షలదాకా ఎలాంటి పన్నులూ ఉండబోవన్న ప్రకటన ఆర్థిక శాఖ నుంచి రావచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడున్న రూ.3-7 లక్షల శ్లాబును ఆ మేరకు అంటే రూ.4-7 లక్షలు లేదా రూ.5-7 లక్షలకు తగ్గించవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఐటీ మార్పులు

కొత్త పన్ను విధానంలో ఆదాయ పన్ను శ్లాబుల్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఏడాది బడ్జెట్‌లో కొన్ని మినహాయింపుల్ని ప్రకటించారు. వాటిలో..

- ఉద్యోగులు, పెన్షనర్లకు స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి రూ.50వేల నుంచి రూ.75వేలకు పెంపు.
- ఫ్యామిలీ పెన్షనర్లకు స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి రూ.15వేల నుంచి రూ.25వేలకు పెంపు.
- ప్రైవేట్ రంగ ఉద్యోగులకు సంస్థలు చేసే ఎన్‌పీఎస్ విరాళాలపై డిడక్షన్ 10 శాతం నుంచి 14 శాతానికి పెంపు.

ప్రస్తుతం ఆదాయ పన్ను శ్లాబు రేట్లు

పాత పన్ను విధానం

	60	60-80	80
2.50 లక్షల వరకు	లేదు	లేదు	లేదు
2,50,001-3,00,000	5%	లేదు	లేదు
3,00,001-5,00,000	5%	5%	లేదు
5,00,001-10,00,000	20%	20%	20%
10 లక్షలపైన	30%	30%	30%

కొత్త పన్ను విధానం

3 లక్షల వరకు	లేదు
3,00,001-7,00,000	5% (సెక్షన్ 87ఎ కింద ట్యాక్స్ రిబేటు)
7,00,001-10,00,000	10%
10,00,001-12,00,000	15%
12,00,001-15,00,000	20%
15 లక్షలపైన	30%

త్వరలో రేట్లు తగ్గుతాయ్‌లే..

ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ సంకేతాలు ● ముగిసిన పదవీకాలం

నా హయాంలో ఆర్థిక మంత్రిత్వ శాఖతో సమన్వయంతో ముందుకెళ్లానని వెల్లడి



ముంబై, డిసెంబర్ 10: రాబోయే ద్రవ్యసమీక్షల్లో కీలక వడ్డీరేట్లు తగ్గేందుకు వీలుందన్న సంకేతాలిచ్చారు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్‌గా పదవీ విరమణ చేస్తున్న శక్తికాంత దాస్. సుదీర్ఘకాలం పాటు రెపోరేటు స్థిరంగానే ఉంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో దాస్ పలుకులు ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నాయి. ఇక తన హయాంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్బీఐ మధ్య మంచి సంబంధాలే కొనసాగాయని ఆయన తెలిపారు. ఆర్బీఐ గవర్నర్‌గా మంగళవారంతో ఆయన పదవీకాలం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గడిచిన ఆరేండ్లుగా కేంద్రం, ఆర్బీఐ నడుమ సఖ్యతతో కూడిన వాతావరణమే ఉన్నట్టు, సమన్వయంతో ముందుకెళ్లినట్టు చెప్పారు. ఈ క్రమంలోనే ఇందుకు సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర ఉన్నతాధికారులు, ఆర్బీఐ సిబ్బంది, వ్యాపార-పారిశ్రామిక వర్గాలు, బ్యాంకర్లకు దాస్ కృతజ్ఞతలు తెలిపారు.

క్లిష్ట పరిస్థితులు..

ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన దగ్గర్నుంచి దాస్‌కు క్లిష్ట పరిస్థితులే ఎదురయ్యాయి. 1980 తమిళనాడు కేడర్ ఐఏఎస్ అధికారి అయిన దాస్.. రిటైర్మెంట్ అనంతరం 2018 డిసెంబర్‌లో మూడేండ్లకుగాను ఆర్బీఐ 25వ గవర్నర్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఊర్జిత్ పటేల్ అనూహ్య రాజీనామాతోనే మోదీ సర్కారు దాస్‌ను తీసుకొచ్చింది. ఈ క్రమంలోనే మరో మూడేండ్లు ఆయన పదవీకాలాన్ని పొడిగించింది. ఈ సమయంలో కరోనా, జీడీపీ పతనం, ద్రవ్యోల్బణం విజృంభణ, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతలు వంటి అనేక సవాళ్లు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలోనే గత ఏడాది ఏప్రిల్ నుంచి వరుసగా 11 ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లో స్థిరంగానే ఉంచారు. ఆర్థిక వ్యవస్థను, బ్యాంకింగ్ రంగాలను డిజిటలైజ్ చేయడంలోనూ దాస్ కీలకపాత్ర పోషించారు. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) దిశగా కూడా అడుగులు పడ్డాయి.

అత్యధిక డివిడెండ్లు

ఊర్జిత్ పటేల్ హయాంలో కేంద్రంతో ఆర్బీఐకి దెబ్బతిన్న సంబంధాలను దాస్ పునరుద్ధరించగా.. గొడవకు కారణమైన ఆర్బీఐ మిగులు నగదు నిల్వలను సైతం చాకచక్యంగా ఖజానాకు తరలించగలిగారు. అంతేగాక తన హయాంలో కేంద్రానికి అత్యధిక డివిడెండ్లనూ ముట్టజెప్పారు. గడిచిన ఆరేండ్లలో రూ.6,61,024 కోట్లను అందించారు మరి. గత ఆర్థిక సంవత్సరంలోనే రికార్డు స్థాయిలో రూ.2,11,000 కోట్ల డివిడెండ్‌ను ప్రకటించారు. ఇక ఆర్బీఐకి కొత్తగా వస్తున్న గవర్నర్ సంజయ్ మల్హోత్రా అనుభవజ్ఞుడని, ఆయన సారథ్యంలో ఆర్బీఐ మరింత బలపడగలదన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా దాస్ వ్యక్తం చేశారు. ఇదిలావుంటే దేశ ఆర్థిక వ్యవస్థకు ఏది మంచిదనిపిస్తే దాన్నే చేస్తామని సంజయ్ మల్హోత్రా అన్నారు. బుధవారం ఆయన ఆర్బీఐ 26వ గవర్నర్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు.

దాస్ ఇంకా ఏమన్నారంటే?..

- వడ్డీరేట్లపై నిర్ణయం అంత సులువేమీ కాదు. వృద్ధిరేటు పతనానికి రెపోరేటు ఒక్కటే కారణం అనుకోవద్దు.
- యెస్ బ్యాంక్ సంక్షోభం ఆర్బీఐకి మరింత పర్యవేక్షణ అవసరమని గుర్తుచేసింది. అందుకే గతంతో పోల్చితే పెరిగింది.
- ఆర్బీఐ వంటి ఓ పెద్ద సంస్థలో ఎప్పుడూ చేయాల్సిన పని మిగిలే ఉంటుంది. పూర్తి చేయాల్సిన పరీక్షలు ఉంటూనే ఉంటాయి.
- భారతీయ ఆర్థిక వ్యవస్థ బలమైనది, స్థితిస్థాపకత కలిగినది. అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల్ని గట్టిగా ఎదుర్కోగలదు.
- సైబర్ సెక్యూరిటీ ముందుకెళ్లాలంటే మరింత శ్రద్ధ అవసరం. ఫిన్‌టెక్ రంగంపై రిజర్వ్ బ్యాంక్ కఠినంగా ఉందన్న భావనలు సరికావు.
- అప్పుల ఊబిలో కూరుకుపోయిన సంస్థల్ని కాపాడటానికి సామాన్యుల కష్టార్జితాన్ని వాడకుండా, బాగున్న సంస్థలో బాగాలేని మరో సంస్థను విలీనం చేయకుండా చూడటం కత్తిమీద సామే.

హైదరాబాద్‌లో ఐసీఏఐ రీసర్చ్ హబ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 10: చార్టర్డ్ అకౌంటెంట్స్ అపెక్స్ బాడీ ఐసీఏఐ..హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ) రీసర్చ్ హబ్‌ను ప్రారంభించింది. ఈ సీవోఈ డీన్, డైరెక్టర్‌గా నూపుర్ పవన్ బంగ్‌ను నియమించింది ఐసీఏఐ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టనున్న సార్వత్రిక బడ్జెట్‌తోపాటు ఆర్థిక అక్షరాస్యత, పాలసీల రూపకల్పన, సులభతర వాణిజ్యంలో సీఏల పాత్రపై కులంకుశంగా చర్చించడానికి ఈ హబ్‌ను ఏర్పాటు చేసినట్లు ఐసీఏఐ ప్రెసిడెంట్ రంజీత్ కుమార్ అగర్వాల్ వెల్లడించారు. ప్రస్తుతం ఐసీఏఐకి హైదరాబాద్‌తోపాటు జైపూర్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు ఉండగా, వచ్చే ఏడాది జనవరిలో కోల్‌కతాలోనూ ప్రారంభించబోతున్నట్లు ఆయన ప్రకటించారు. అలాగే వచ్చే మూడేండ్లలో మరో ఎనిమిది సీవోఈలను దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు చెప్పారు.

కుదేలైన ఎల్ఐసీ షేరు

ముంబై, డిసెంబర్ 10: దేశీయ బీమా దిగ్గజం ఎల్ఐసీకి గట్టి షాక్ తగిలింది. గత కొన్ని నెలలుగా ప్రీమియం వసూళ్లు పెరుగుతూ వచ్చిన సంస్థకు గత నెలలో ఎదురుదెబ్బ తగిలింది. ప్రీమియం వసూళ్లు 27 శాతం తగ్గింది. దీంతో కంపెనీ షేరు కుప్పకూలింది. రూ.982.95 వద్ద ప్రారంభమైన కంపెనీ షేరు ఇంట్రాడేలో రూ.951కి పడిపోయింది. మార్కెట్ ముగిసే సమయానికి 3.95 శాతం లేదా రూ.38.95 తగ్గి రూ.947.40కి పడిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఎనిమిది నెలల్లో ప్రీమియం వసూళ్లు 16 శాతం వరకు పెరిగినప్పటికీ, నవంబర్‌లో మాత్రం భారీగా తగ్గాయి. వీటిలో రిటైల్ ప్రీమియం వసూళ్లు 19 శాతం తగ్గగా, వార్షిక ప్రీమియం వసూళ్లు 12 శాతం తగ్గాయి. ప్రభుత్వ బీమా దిగ్గజానికి ప్రైవేట్ సంస్థల నుంచి పోటీ తీవ్రతరం కావడంతో ప్రీమియం వసూళ్లు క్రమంగా తగ్గుతున్నాయి. స్టాక్ మార్కెట్లు తీవ్ర హెచ్చుతగ్గుదలకు లోనయ్యాయి. సెన్సెక్స్ 1.59 పాయింట్లు పెరిగి 81,510 వద్దకు చేరుకోగా, నిఫ్టీ 8.95 పాయింట్లు తగ్గి 24,610 వద్ద ముగిసింది.

క్విక్ కామర్స్‌లోకి అమెజాన్

అమెజాన్ ఇండియా కంట్రీ మేనేజర్ సమీర్ కుమార్ తదితరులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 10: ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరో వినూత్న సేవలకు శ్రీకారంచుట్టింది. దేశవ్యాప్తంగా క్విక్ కామర్స్ సేవలకు పెరుగుతుతున్న డిమాండ్ నేపథ్యంలో ఈ సేవలు అందించడానికి సిద్ధమైంది సంస్థ. పైలెట్ ప్రాజెక్టు కింద ఈ క్విక్ సేవలను ఈ నెల చివర్లో బెంగళూరులో ప్రారంభించనున్నట్లు అమెజాన్ ఇండియా కంట్రీ మేనేజర్ సమీర్ కుమార్ ప్రకటించారు. కేవలం బుకింగ్ చేసుకున్న 15 నిమిషాల్లో డెలివరీ చేసేవిధంగా ఈ సేవలు ఉంటాయని, బెంగళూరులో విజయవంతమైతే ఈ సేవలను ఇతర నగరాలకు విస్తరించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం క్విక్ కామర్స్ మార్కెట్ విలువ 6.1 బిలియన్ డాలర్లు ఉండగా, 2030 నాటికి ఇది 40 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఇటీవల ఒక సర్వే వెల్లడించింది. దీంతో ఈ విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు, ఇందుకోసం దేశవ్యాప్తంగా ప్రతి పోస్టల్ నంబర్‌లో 2 వేలకు పైగా ఉత్పత్తులను సిద్ధం చేయనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే బ్లింకిట్, జెప్టోలు ఈ తరహా సేవలు అందిస్తున్నాయి.

15 నిమిషాల్లో డెలివరీ

గేమ్‌చేంజర్‌గా ఏఐ

కృత్రిమ మేధస్సుతో దేశీయ రూపురేఖలు పూర్తిగా మారే అవకాశం ఉన్నదని సమీర్ కుమార్ వెల్లడించారు. ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, రిటైల్ రంగాలు తదుపరి దశకు చేరుకోనున్నాయన్నారు. ఏఐ స్టార్టప్‌లో 120 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెట్టేందుకు సంస్థ సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. మరోవైపు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ..ఈ-కామర్స్ సంస్థలు పారదర్శకంగా, వినియోగదారులు కోరుకుంటున్న విధంగా వ్యవహరించాలని సూచించారు.

మొదటి స్థానానికి భారత్: గడ్కరీ

వచ్చే ఐదేండ్లలో ప్రపంచ ఆటోమొబైల్ రంగంలో దేశీయ ఆటోమొబైల్ రంగం మొదటి స్థానానికి చేరుకుంటున్నదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు కేంద్ర రోడ్, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ. గడిచిన రెండేండ్లలో లాజిస్టిక్స్ ఖర్చులను 9 శాతం వరకు తగ్గించగలిగామన్నారు. రూ.7 లక్షల కోట్ల స్థాయిలో ఉన్న దేశీయ ఆటోమొబైల్ రంగం ప్రస్తుతం రూ.22 లక్షల కోట్లకు చేరుకున్నదన్నారు. రూ.78 లక్షల కోట్లతో అమెరికా తొలిస్థానంలో నిలువగా, రూ.47 లక్షల కోట్లతో చైనా ఆ తర్వాతి స్థానంలో ఉన్నది.

- 2030 నాటికి 80 బిలియన్ డాలర్ల ఎగుమతి లక్ష్యంగా పెట్టుకున్నది అమెజాన్.
- వచ్చే ఏడాది చివరినాటికి 10 లక్షల ఎంఎస్ఎంఈలను డిజిటల్ చేయడం ద్వారా 20 లక్షల ఉద్యోగాలను సృష్టించబోతున్నది.
- వికసిత్ భారత లక్ష్యాన్ని చేరుకునేందుకు అమెజాన్ చేస్తున్న కృషిని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసించారు.

పుష్ప-2 తొక్కిసలాట కేసును కొట్టేయండి

హైకోర్టులో సంధ్య థియేటర్ యాజమాన్యం పిటిషన్

హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ): పుష్ప-2 సినిమా ప్రదర్శన సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ మృతిచెందిన ఘటనపై చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలని ఆ థియేటర్ యాజమాన్యం, భాగస్వాములు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ బెనిఫిట్ షోను తాము ఏర్పాటు చేయలేదని, ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన మైత్రీ డిస్ట్రిబ్యూటర్ ఏర్పాటు చేసిందని, బుకింగ్ ఒప్పందంలో భాగంగా 4,5 తేదీల్లో బెనిఫిట్ షోల కోసం డిస్ట్రిబ్యూటర్ నియంత్రణలోనే థియేటర్ ఉన్నదని పేర్కొన్నారు. బెనిఫిట్ షోల సందర్భంగా థియేటర్ వద్ద రద్దీ ఉంటుందని ముందే ఊహించి చిక్కడపల్లి ఎస్‌హెచ్‌వోతోపాటు ట్రాఫిక్ పోలీసులకు సమాచారం ఇచ్చామని, అయినా తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో ఈ ఘటన జరిగిందని వివరిస్తూ.. పోలీసులు నమోదు చేసిన అభియోగాలు తమకు వర్తించబోవని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యాజ్యంపై విచారణ పూర్తయ్యే వరకు పోలీసులు తమను అరెస్టు చేయకుండా మధ్యంత ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

భుజంగరావు బెయిలు 16 వరకు పొడిగింపు

హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ): ఫోన్ల ట్యాపింగ్ కేసులో మాజీ అదనపు ఎస్పీ ఎన్ భుజంగరావుకు మరోసారి స్వల్ప ఊరట లభించింది. గతంలో ఆయనకు మంజూరు చేసిన మధ్యంతర బెయిల్ గడువును హైకోర్టు ఈ నెల 16 వరకు పొడిగించింది. ఈ మేరకు జస్టిస్ కే సుజన మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఆయన ఆ పదవిలో కొనసాగుతారని తెలిపారు.

ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్‌గా సాంబశివరెడ్డి

ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్

హైదరాబాద్, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రాసిక్యూషన్స్ జాయింట్ డైరెక్టర్‌గా ఉన్న ఎస్ సాంబశివరెడ్డికి ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఆయన ఆ పదవిలో కొనసాగుతారని తెలిపారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on X@SCRailwayindia
వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా) PUB/122824

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున CE/C-VI/SC కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.01, NIT నం.: 43-CAO-C-SC-2024, తేది: 05.12.2024. పని పేరు: SCR కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్: నాందెడ్ డివిజన్- ముద్కేడ్- మన్మాడ్ మెయిన్ లైన్ నుండి మన్మాడ్-దౌండ్ లైన్‌ను కలుపుటకు అంకాయి వద్ద ప్రతిపాదిత బైపాస్ లైన్: IRS GE:0004 స్పెసిఫికేషన్స్‌కు బ్లాంకెటింగ్‌తో సహా ఫార్మేషన్‌లో మట్టిపని ప్రతిపాదిత నిర్వహణ, RUBల నిర్మాణం, గూమ్టీస్, సరఫరా, రవాణా మరియు డంపింగ్ ఆఫ్ స్టోన్ బల్లాస్ట్, పి.వే మెటీరియల్స్ రవాణా, బిజి ట్రాక్ వేయుట లింక్ చేయుట, SEJs, పాయింట్స్ మరియు క్రాసింగ్స్ అసెంబ్లింగ్ మరియు ఇన్నెర్షన్, ఇతర సంబంధిత సకలవిధ పనుల నిర్వహణ. అంచనా వ్యయం: రూ.79,95,42,24.99, బయానా/బిడ్ సెక్యూరిటీ: రూ. 5,49,800/-, పూర్తిచేయు కాలం: 14 (పద్నాలుగు) నెలలు, ముగింపు తేది: 30.12.2024న 15.00 గం.లు.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ https://ireps.gov.in కు లాగిన్ కండి.
2) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి.
3) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.
చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/కన్‌స్ట్రక్షన్/సికింద్రాబాద్

ఇ-టెండర్ నోటీస్ నెం.26-2024 తేది: 09.12.2024 PUB/122924

దిగువ తెలిపిన పనుల కొరకు సీనియర్ డివిజనల్ ఇంజినీర్/ కోఆర్డినేషన్/ గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరపున ఇ టెండర్లు కోరుతున్నారు
ముగింపు తేది మరియు సమయం: 02.01.2025న 15.00 గం.

క్ర.సం.01, టెండర్ నెం.Engg-GTL-central-1741, పని వివరణ: ADEN/GY సబ్‌డివిజన్‌లో బ్రిడ్జ్ మరియు బ్రిడ్జ్ ప్రొటెక్టివ్ మరమ్మతుల పనులకు ప్రతిపాదన. ప్రకటిత విలువ: రూ.79,70,272.81, బయానా: రూ.1,59,400.00.

క్ర.సం.02, టెండర్ నెం.Engg-GTL-central-1742, పని వివరణ: ADEN DHNE సబ్‌డివిజన్‌లో బ్రిడ్జ్ మరియు బ్రిడ్జ్ ప్రొటెక్టివ్ మరమ్మతుల పనులకు ప్రతిపాదన. ప్రకటిత విలువ: రూ.1,21,15,914.78, బయానా: రూ.2,10,600.00.

క్ర.సం.03, టెండర్ నెం.Engg-GTL-north-1743, పని వివరణ: గుంతకల్ డివిజన్- DEN/North అధికార పరిధి- గుంతకల్ డివిజన్- గుంతకల్-వాడి (UP&DN) సెక్షన్ మరియు రేణిగుంట-గుంతకల్ (UP&DN) సెక్షన్: 45.676 కి.మీ మరియు 12.0 కి.మీ. మొత్తం కి.మీ.57.676 (ప్రదేశాలు అనెగ్జర్‌కు జతచేయబడినవి) పొడవు కొరకు కొత్త 60 కి.గ్రా- ఆర్260 గ్రేడ్ రైల్స్ (LWR)తో 1660 డెన్సిటీ PSC 6 స్లీపర్స్‌పై ప్రస్తుతమున్న 60Kg/90UTS రైల్స్ TRR(P) ప్రకటిత విలువ: రూ.4,24,74,734.34, బయానా: రూ.3,26,400.00.

క్ర.సం.04, టెండర్ నెం. Engg-GTL-north-1744, పని వివరణ: గుంతకల్ డివిజన్: ADEN/నార్త్- అధికార పరిధి- SW-I- GY-WADI, KLU-GTL & BAY-GTL-154.456 కి.మీ. మొత్తం దూరం కొరకు BCMతో డీప్ స్క్రీనింగ్‌తో సహా ట్రాక్ త్రూ బల్లాస్టింగ్. SW-II- GTL-WD, & BAY-GTL సెక్షన్- 117 సెట్స్ మొత్తం కొరకు BCMతో డీప్ స్క్రీనింగ్‌తో సహా టర్న్‌అవుట్స్ త్రూ బల్లాస్టింగ్. SW-III-GY-WADI సెక్షన్- 39.78KM మొత్తం కొరకు PSC స్లీపర్ ట్రాక్‌పై ఫిట్టింగ్స్ (TFR-అన్ని ఫిట్టింగ్స్) త్రూ రెనివల్. (ప్రదేశాలు అనెగ్జర్‌లో జతచేయబడినవి) ప్రకటిత విలువ: రూ.9,56,56,675.96 బయానా: రూ.6,28,300.00.

క్ర.సం.05, టెండర్ నెం.Engg-GTL-west-1745, పని వివరణ: GTL డివిజన్: KPD-TPTY సెక్షన్: RCC బాక్సెస్‌తో Br.no.154 పైప్ కల్వర్ట్ ప్రతిపాదిత రిప్లేస్‌మెంట్. ప్రకటిత విలువ: రూ.2,87,06,176.17, బయానా: రూ.2,93,500.00.

క్ర.సం.06, టెండర్ నెం.Engg-GTL-west-1746, పని వివరణ: SW-I: DMM-PAK సెక్షన్: CCI, KCM, NCU, TKU, MCU, TAT, KBA, VLD, PCL & DCU స్టేషన్ల వద్ద OFC గుడిసెల రక్షణ కొరకు కాంపౌండ్ వాల్‌కు మరమ్మతులు, వాటర్‌పైప్‌లైన్ అరేంజిమెంట్స్ మరియు సర్వీస్ బిల్డింగ్‌కు టాయిలెట్స్ . SW-II: DMM-PAK సెక్షన్: MCU & MGB స్టేషన్స్ వద్ద బౌండరీ వాల్‌కు మరమ్మతులు. SW-III: ADEN/MPL సబ్‌డివిజన్: CCI, KCM, KRY, NCU, TKU, MCU, TAT, KBA, MPL, KCI & PCL వద్ద ట్రాక్ మెషీన్ సైడింగ్స్ కొరకు వాటర్‌పైప్‌లైన్‌కు మరమ్మతులు, SW-IV: ADEN/MPL సబ్‌డివిజన్: KRY, MPL & KCI స్టేషన్స్ వద్ద SSE/Pway యూనిట్స్ కొరకు స్టోర్ షెడ్స్ మరియు స్టాఫ్ టాయిలెట్స్‌కు మరమ్మతులు. ప్రకటిత విలువ: రూ.2,85,99,404.90, బయానా: రూ.2,93,000.00.

క్ర.సం.07, టెండర్ నెం.Engg-GTL-bridges-1747, పని వివరణ: 01.07.2024 నుండి 30.06.2025 వరకు కాలానికి DEN/bridges/GTL పరిధిలో ADEN/bridges/ gtl అధికార పరిధిలో వార్షిక జోనల్ కాంట్రాక్ట్ (బ్రిడ్జ్ పనులు). ప్రకటిత విలువ: రూ. 35,00,000.00, బయానా: రూ.70,000.00.

ఏదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును
డివిజనల్ రైల్వే మేనేజర్, పనులు, గుంతకల్

ఇ-టెండర్ నోటీస్ PUB/123024

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు 01.01.2025న 15.30 గం.వరకు కాంట్రాక్టర్ల నుండి ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.01, టెండర్ టైటిల్: (PGDP-TEL-RAL & GNT-KCG) సెక్షన్స్ ప్రస్తుతమున్న 105 sq.mm కాపర్ జంపర్స్ స్థానంలో 160 sq.mm కాపర్ జంపర్స్ ఏర్పాటు. టెండర్ రిఫరెన్స్ నెం.: GNT/E.17/TrD/2024-25 తేది: 09.12.2024, సుమారు విలువ: రూ. 1,36,62,632.20/-, బయానా: రూ. 2,18,400/- టెండర్ ఫారం ధర (వాపసు రానిది): లేదు.

ఇ-బిడ్డ ఆన్‌లైన్ దాఖలుకు చివరి తేది, సమయం: 01.01.2025న 15.30 గం.వరకు.

ఏదేని వివరమైన సమాచారం కొరకు 09.12.2024 నుండి 01.01.2025న 15.30 గం.వరకు వెబ్‌సైట్ www.ireps.gov.inకు లాగాన్ అవ్వండి.
ఏదేని తదుపరి సమాచారం/ సవరణ ఇ-పోర్టల్ www.ireps.gov.in ద్వారా మాత్రమే తెలియజేయబడును.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్, గుంటూరు
A1572

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

తెలుగులో ఈ నెల 13న బ్రహ్మాండమైన విడుదల

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట్ | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | లులు మాల్ - కూకట్‌పల్లి | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | మిరజ్ సినిమాస్ - ఐడిఎల్
పీవీఆర్ ఆర్.కె - బంజారాహిల్స్ | CCPL - మల్కాజ్‌గిరి | ఎఎఎఆర్ - మోలాలి | మిరజ్ సినిమాస్ - చందానగర్
పీవీఆర్ సెంట్రలిటీమాల్ - పంజాగుట్ట | డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ | మూవీటైమ్ ప్లాటినమ్ - అమీర్‌పేట్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
పీవీఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మంత్రామాల్ - అత్తాపూర్ | మూవీటైమ్ ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
పీవీఆర్ నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | సంధ - శాలిబండ | మూవీటైమ్ ప్లాటినమ్ - గచ్చిబౌలి | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
పీవీఆర్ రలేలియా - పంజాగుట్ట | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల | ఎంక్యూబ్ - అత్తాపూర్ | టివోలి - సికింద్రాబాద్
పీవీఆర్ పీవిఆర్ - ఎర్రమంజిల్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | పీవీఆర్ స్క్వ